క్లుప్తంగా

సన్మానం



శంకర్ గౌడ్‌ను అభినందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, తదితరులు

సిరిసిల్ల ఎడ్యుకేషన్: పట్టణంలోని శివనగర్ పాఠశాలలో పనిచేస్తున్న పాకాల శంకర్ గౌడ్ ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోగా ఆయనను పాఠశాల ఆవరణలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులను సన్మార్గంలో నడిపించాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ సభ్యులు గెంట్యాల శ్రీనివాస్, ఎంఈవో దూస రఘుపతి, ప్రధానోపాధ్యాయులు మోతిలాల్ పాల్గొన్నారు.

సంపత్‌కుమార్‌కు అభినందన..

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తాడూరి సంపత్ కుమార్‌ను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్ అభినందించారు. ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డు పొందిన సందర్భంగా సచివాలయంలో అభినందనలు తెలిపారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని సింగారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కనిమేని ఎల్లారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికకాగా, గ్రామస్తులు, ఎస్‌ఎంసీ కమిటీ సభ్యులు, సింగారం స్వచ్ఛంద సంస్థ సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కొలా నారాయణగౌడ్, ఉపాధ్యక్షుడు రామచంద్రం, ప్రధాన కార్యదర్శి షేక్ ఉస్మాన్, సభ్యులు అంజయ్య, శ్రీనివాస్, బాలయ్య, మల్లేశం, శంకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై కళాజాత



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

వేములవాడఅర్బన్: వేములవాడ బస్టాండ్‌లో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీమ్ లీడర్ పాత్తూరి రాజు కళాబృందం ప్రభుత్వ పథకాలపై సోమవారం కళా ప్రదర్శన నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ చెత్త బండికి అందించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాకారులు గడ్డం దేవయ్య, సంజీవ్, ఝాన్సి, లావణ్య, శ్రీలత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల అర్బన్: పట్టణంలోని 22 వార్డులో జిల్లా సమాచార పౌర సంబంధాల ఆధ్వర్యంలో కళాకారులు స్వచ్ఛదనం- పచ్చదనం, ప్లాస్టిక్ నిషేధంపై సోమవారం అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ ప్లాస్టిక్‌ను వినియోగించకుండా పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కళాకారులు ఎడమల శ్రీధర్ రెడ్డి, రామచంద్రం, శ్రీనివాస్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలి

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని గంగపుత్ర సంఘం (బెస్త) కులస్తులకు గంగమ్మ గుడి నిర్మాణం కోసం పల్లె ప్రకృతి వనం పక్కన స్థలం కేటాయించాలని మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాల్‌రాజ్ ఆధ్వర్యంలో గంగ పుత్రులు సోమవారం ప్రజావాణిలో తహసీల్దార్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ప్రతి గ్రామంలో గంగమ్మ గుడి ఉన్నా మండలకేంద్రంలో ఇప్పటివరకు ఆలయం లేదన్నారు. గంగపుత్ర సంఘం సభ్యులు పద్మయ్య, దేవదాస్, మైసయ్య, ఎల్లయ్య, దేవయ్య, రాకేశ్ తదితరులున్నారు.

పత్తికి వింత రోగం !

- గిట్టని వారు గడ్డిమందు చల్లారని అనుమానం
- మొక్కలను ల్యాబ్‌కు పంపిన వ్యవసాయాధికారులు



ఎండిన పత్తి మొక్కలు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లి శివారులోని నాలుగు ఎకరాల పత్తి చేను హఠాత్తుగా ఎండిపోవడంపై కౌలు రైతు ఉడుగుల అంజయ్య ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. ఎవరైన గడ్డి మందు కొట్టారా.. అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నాడు. మండలంలోని రాజన్నపేటకు చెందిన ఉడుగుల అంజయ్య నాలుగు ఎకరాలను కౌలుకు తీసుకొని పత్తిపంట వేశాడు. పత్తి పంటకు పెట్టుబడి దాదాపు రూ.లక్ష వరకు ఖర్చు అయ్యింది. పంటను పరిశీలించిన వ్యవసాయాధికారులు మొక్కలను ల్యాబ్‌కు పంపించినట్లు తెలిసింది. పత్తిపంట ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన కౌలురైతు ఉడుగుల అంజయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ ప్రతినిధులు నిమ్మ నారాయణరెడ్డి, ద్యాప దేవయ్య, బండారి బాల్‌రెడ్డి కోరారు.



కంపు కొడుతోంది..

వేములవాడ : పట్టణంలోని పలు వార్డుల్లో ఇంట్లోని చెత్తను తీసుకొచ్చి యథేచ్ఛగా రోడ్లపై పడేస్తున్నారు. దీంతో చెత్త కుప్పలు కుప్పలుగా పెరిగిపోయి కంపుకొడుతోంది. దుర్గంధం వెదజల్లడమే కాకుండా కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో దోమలు వృద్ధి చెంది రోగాలబారిన పడుతున్నారు. మున్సిపల్ అధికారులు చెత్త సేకరణలో తగు చర్యలు తీసుకోకపోవడం వల్లే పలువురు చెత్తను రోడ్లపై వేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.



గుంత పూడ్చరూ.!

తంగళ్లపల్లి: మండలంలోని జిల్లెల్ల గ్రామ పరిధి జిల్లెల్ల ఎక్స్ రోడ్డుపై భారీ గుంత ఏర్పడింది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తరుచూ ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎవరికి ప్రమాదం జరగకుండా ఉండేందుకు తాత్కాలికంగా ప్లాస్టిక్ డబ్బాలను అడ్డుగా పెట్టారు. రోడ్డును మరమ్మతు చేసి గుంతను పూడ్చాలని గ్రామస్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.



చందుర్తి : మండలంలోని బండపల్లి–కిష్టంపేట గ్రామాల మధ్య ఉన్న లింక్ రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారింది. అడుగడుగునా గుంతలు పడి నీటి కుంటలను తలపిస్తున్నాయి. ఈ రహదారిపై రెండు గ్రామాల ప్రజలతో పాటు చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి మండలాల ప్రజలు రాకపోకలు సాగిస్తారు. వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గుంతల్లో మొరం పోయించి రోడ్డును చదును చేయించాలి.

సంప్రదించాల్సిన అధికారి: వెంకటేశ్వర్లు, ఏఈ , పంచాయతీరాజ్ శాఖ, చందుర్తి, ఫోన్ నెంబర్ : 9866179335

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048, 9705346626

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

- చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వర్లు

కోనరావుపేట: సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని మంగళ్లపల్లిలో దాతలు బాదవేణి బాలరాజు, ఉప్పుల శ్రీనివాస్, శేఖర్, బాదవేణి శేఖర్, అవురం సురేశ్, వెలిశాల శ్రీనివాస్, సాగర్ల రెడ్డి, రొక్కం ప్రవీణ్‌రెడ్డి సహకారంతో రూ.60 వేలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామంలో ఏదైనా సంఘటన జరిగినప్పుడు సీసీ కెమెరాలు లేకపోతే నిందితులను గుర్తించడం ఆలస్యం అవుతుందన్నారు. అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ సూచించారు. ఎస్సై శేఖర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులు ప్రతిష్ఠించిన నిర్వాహకులకు అవార్డులు

కోనరావుపేట: పర్యావరణ పరిరక్షణ, జల సంరక్షణ కోసం మట్టి వినాయకులను ప్రతిష్ఠించిన మండపాల నిర్వాహకులకు అవార్డులు అందించనున్నట్లు పర్యావరణ ప్రేమికులు, నేషనల్ యూత్ ఐకాన్ అవార్డు గ్రహీత డాక్టర్ ప్రకాశ్ తెలిపారు. జిల్లాలోని 13 మండలాల్లోని గ్రామాల్లో మట్టి వినాయకులను ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులు సంఘాల పేరును, మట్టి వినాయకుని ఫొటో 8985101214 నెంబర్‌కు వాట్సప్ ద్వారా పంపించాలని కోరారు. నిమజ్జనం అనంతరం జిల్లాస్థాయి ప్రముఖులతో అవార్డు, ప్రశంస పత్రాలు అందిస్తామన్నారు.

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు



బోయినపల్లి : వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న భక్తులు



ఎల్లారెడ్డిపేటలో కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు



ముస్తాబాద్‌లో పూజలందుకుంటున్న వినాయకుడు



కోనరావుపేట: నిమ్మపల్లి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో..

వేములవాడ: అన్నదానం మహాదానమని బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు అన్నారు. పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో బీఆర్‌ఎస్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్నదానం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బోయినపల్లి: కొదురుపాక, బోయినపల్లి, తడగొండ తదితర గ్రామాల్లో కుంకుమపూజలు, అన్నదానాలు చేశారు. మండపాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయాగ్రామాల మండపాల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

కోనరావుపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆయా గ్రామాల్లో మండపాల వద్ద గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని పవర్ యూత్ ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. అనంతరం 1300 మందికి అన్నదానం చేశారు. నారాయణపూర్, రాచర్లగొల్లపల్లి, బండలింగంపల్లి, సింగారం, రాచర్లబొప్పాపూర్, వెంకటాపూర్, అల్మాస్‌పూర్, రాజన్నపేట, దుమాల, పదిరలోని వివిధ మండలపాల వద్ద కుంకుమ పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్, పోలీసు సిబ్బంది, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలో గణేశ్ నవరాత్రుత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. యువజన సంఘాలు, కులసంఘాల ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్నారు. కొండాపూర్‌లో భక్తులకు అన్నదానం చేశారు.

రుద్రంగి: మండల కేంద్రంలోని వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మహాలక్ష్మి గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్నూరు కాపు పటేల్స్ యూత్ గణేశ్ మండపం వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు తరలివచ్చి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. గణేశ్ మండపాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

చందుర్తి: సనుగులలో యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన గణనాథుని సన్నిధిలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మ్యాకల గణేశ్‌లు ప్రత్యేక పూజలు చేశారు. సనుగుల యువజన సంఘం సభ్యులు నాగయ్యగౌడ్, చిరంజీవి, శ్రీనివాస్‌గౌడ్, యువకులు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో వినాయకుడి నిమజ్జనం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లిలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని సోమవారం గ్రామ శివారులోని జక్కుల చెరువులో నిమజ్జనం చేశారు. మూడు రోజులపాటు విశేష పూజలందుకోగా, ఆలయ పండితులు, ఆలయ కమిటీ సభ్యులు స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు.

వరినాట్లు వేసి నిరసన



వీర్నపల్లి: మండలకేంద్రంలో సీసీరోడ్డు పనుల కోసం రోడ్డును తవ్వి వదిలేశారని, మూడు నెలలైనా పనులు పూర్తికాకపోవడంతో బురదమయంగా మారి ఇబ్బందులు పడుతున్నామంటూ పలువురు బురదరోడ్డుపై వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తౌటు అజయ్ మాట్లాడుతూ మండలకేంద్రంలో రోడ్డు అధ్వానంగా మారినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని లేదంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఇక్కడ పిట్ల నాగరాజు బోడ పథ్వీరాజ్, బోయి నవీన్, ఇట్ల ప్రవీణ్, ఒగ్గు అనిల్, పెదవేణి ప్రవీణ్, పిట్ల కాజి బాబు, తదితరులున్నారు.

ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ముస్తాబాద్: మండలకేంద్రంలోని పురాతన శ్రీ శివకేశవుల ఆలయ అభివృద్ధిలో భక్తులు భాగస్వాములుకావాలని ఆలయ కమిటీ చైర్మన్ ఎలుసాని దేవయ్యయాదవ్ అన్నారు. ఆలయంలో అభివృద్ధి కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. దేవయ్యయాదవ్ మాట్లాడుతూ రెండేళ్లుగా ఆలయంలో పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. ఆలయ ఆదాయ వ్యయాలను పారదర్శకంగా నిర్వహించామని, ఎండోమెంట్ ద్వారా నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు ప్రతాప్‌రెడ్డి, పల్లె సత్యం, రామచంద్రం, శేరయ్య, భిక్షపతి, నర్సింలు, సంతోష్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ దొంగ అరెస్ట్

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లి ఉన్నత పాఠశాలలో రూ.40 వేల విలువైన కంప్యూటర్, మానిటర్, సీపీయూ తదితర సామగ్రి ఎత్తుకెళ్లిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. మామిడిపల్లి గ్రామానికి చెందిన మాసం సుమన్‌ను అరెస్ట్ చేసి అతని వద్ద కంప్యూటర్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిని మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా జ్యుడిషియల్ రిమాండ్ విధించారని తెలిపారు.

విజేతలకు బహుమతులు

సిరిసిల్ల ఎడ్యుకేషన్: పట్టణంలోని నెహ్రూనగర్ ఉన్నత పాఠశాలలో ఎల్‌ఐసీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు సోమవారం నిర్వహించారు. పోటీల్లో నలుగురు విద్యార్థులు ప్రతిభ చూపగా ప్రధానోపాధ్యాయురాలు భాగ్యరేఖ బహుమతులు అందించారు. ఎక్కలదేవి అక్షర ప్రథమ బహుమతి, తోట సుశ్రిత తృతీయ బహుమతి గెలుచుకున్నారు. చిత్రలేఖనంలో ఏడో తరగతి విద్యార్థులు రాపెల్లి విశాల్, స్వర్గం ప్రణీత్ బహుమతులు అందుకున్నారు.

కల్యాణ చక్రవర్తికి సన్మానం

సిరిసిల్లటౌన్: జిల్లా కోర్టులో కొత్తగా ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులైన కల్యాణ చక్రవర్తిని సిరిసిల్ల బార్ అసోసియేషన్ సోమవారం ఘనంగా సన్మానించింది. అధ్యక్షుడు దోర్నాల సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటి, గుడ్ల విష్ణు, నాగరాజు పాల్గొన్నారు.

అన్నపూర్ణ ప్రాజెక్టులో 2.8 టీఎంసీల నీరు

ఇల్లంతకుంట: మండలంలోని అంతగిరి అన్నపూర్ణ ప్రాజెక్టులో 2.8 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యం 3.5 టీఎంసీలు. కాగా మధ్యమానేరు ప్రాజెక్టు ద్వారా 6,400 క్యూసెక్కుల నీరు అన్నపూర్ణ ప్రాజెక్టులోకి వస్తుంది. సిద్దిపేట జిల్లాలోని రంగనాయక సాగర్ ప్రాజెక్టుకు 6,600 క్యూసెక్కుల నీరు వెళ్తోంది.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలోసోమవారం భక్తులసందడి నెలకొంది. సాయంత్రంవరకు వసతిగదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	07	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	02	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	01	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	08	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	06	560
నందీశ్వర సూట్స్	02	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	10	448
పార్వతీపురం స్పెషల్	11	672
పార్వతీపురం సాధారణ	09	336

\- వేములవాడ

'కబ్జాపై చర్యలు తీసుకోవాలి'



సిరిసిల్లటౌన్: పట్టణంలోని కొత్తచెరువు కబ్జాలపై కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్‌టీయూ న్యూ రాష్ట్ర నాయకుడు సోమిశెట్టి దశరథం కోరారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఎన్నో అక్రమ నిర్మాణాలు జరిగాయన్నారు. తద్వారా కొద్దిపాటి వర్షానికే చెరువు పరిసర ప్రాంతాలు జలమయమై ప్రజలు వరదలతో ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఫిర్యాదు చేస్తున్నట్లు వెల్లడించారు. నాయకులు బొద్దుల శ్రీహరి, గుజ్జె దేవదాసు,రాజేశం, ఎల్లయ్య, బాబు తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

● బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

సిరిసిల్ల అర్బన్: రెండోవిడత గొర్రెల పంపిణీలో అవకతవకలు జరిగాయని పట్టణంలోని చంద్రంపేటకు చెందిన బీనవేని మల్లేశం కలెక్టర్‌కు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేశారు. మొదట డీడీలు కట్టినవారికి కాకుండా రెండోసారి డీడీ చెల్లించిన వారి లిస్ట్ వచ్చిందని, కడపకు వెళ్లి 21 గొర్రెలు తీసుకువస్తే తెలంగాణకు వచ్చాక 17 గొర్రెలు మాత్రమే వచ్చాయని, దీనిపై కలెక్టర్ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

● నేడు హాల్‌టికెట్ల పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని చౌక ధరల దుకాణాల గురించి దరఖాస్తు చేసుకున్న వారికి మంగళవారం హాల్ టికెట్లు ఇవ్వనున్నట్లు తహసీల్దార్ రామచంద్రం సోమవారం తెలిపారు. రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో వచ్చి నేరుగా హాల్‌టికెట్లు పొందాలన్నారు. చౌకధరల దుకాణాలకు ఏడు ఖాళీలు ఉండగా, 40 దరఖాస్తులు వచ్చాయన్నారు. హాల్ టికెట్లు పొందినవారు ఈనెల 15న పరీక్షాకేంద్రాలకు ఉదయం 10.45 గంటలకు చేరుకోవాలన్నారు.

● పెండింగ్ బిల్లులు చెల్లించాలి

కోనరావుపేట: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. కార్మికుల సమస్యలపై ఎంఈవో కార్యాలయంలో సమ్మె నోటీస్ అందజేశారు. పాఠశాలల్లో భోజన కార్మికులకు బిల్లులు, గౌరవ వేతనాలు ఏడాదినుంచి రావడం లేదని, విద్యార్థులకు కోడిగుడ్లు పెట్టాలని ఉపాధ్యాయులు ఇబ్బంది పెడుతున్నారన్నారు. కార్మికులు బాలమణి,వసంత, సత్తవ్వ, ముత్తవ్వ తదితరులు ఉన్నారు.

● బ్యాంకు మేనేజర్‌పై ఫిర్యాదు

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు మేనేజర్‌పై ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళ్తే... రామాజీపేట గ్రామానికి చెందిన తడకపెల్లి మురళి తన తండ్రి ఖాతాలో ఉన్న డబ్బులు ఇవ్వాలని బ్యాంక్ మేనేజర్‌ను కోరగా కాలయాపన చేస్తున్నారని మురళి వాపోయాడు. జూలై 2021లో తన తండ్రి చనిపోయాడని, ఆ ఖాతాపై క్రాప్‌లోన్ డబ్బులు కూడా చెల్లించానని, రూ.50వేల నగదు ఇవ్వడం లేదన్నారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు మురళి పేర్కొన్నారు. ఈ విషయమై బ్యాంక్ మేనేజర్‌ను వివరణ కోరగా చనిపోయిన వ్యక్తి నామినీగా మురళిని పేర్కొనలేదని, మరో వ్యక్తిని నామినీగా సూచించినట్లు తెలిపారు. వారిపై తను దురుసుగా ప్రవర్తించలేదని బ్యాంకు మేనేజర్ పేర్కొన్నారు.

● సైకిలిస్టును ఢీకొట్టిన కారు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేటలోని కేసీఆర్‌కాలనీ డబుల్ బెడ్‌రూం సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాముల పాపయ్య తీవ్రంగా గాయపడ్డాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఎస్సై రమాకాంత్ సంఘటన స్థలం నుంచి సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నివసిస్తున్న పాపయ్య తన సైకిల్‌పై రోడ్డు దాటుతుండగా సిరిసిల్ల నుంచి కామారెడ్డి వైపు వెళ్తున్న కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పాపయ్య ఎడమకాలు విరగడంతో స్పృహ కోల్పోయాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై రమాకాంత్ ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని 108 వాహనంలో సిరిసిల్లకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.



సిరిసిల్ల టౌన్: తెలంగాణ భవన్‌లో కాళోజీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న తోట ఆగయ్య, జిందం కళ



ఇల్లంతకుంట : కాళోజీ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



సిరిసిల్లకల్చరల్: గాంధీ సర్కిల్‌లో నివాళి అర్పిస్తున్న కవులు

'కాళోజీ'కి ఘన నివాళి

సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో కాళోజీ నారాయణరావు జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. తెలంగాణ యాస, భాష పరిరక్షణకు ప్రజాకవి కాళోజీ కృషిచేశారన్నారు. ఇల్లంతకుంటలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జిందం కళ, తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



వేములవాడ: నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కమిషనర్, కౌన్సిలర్లు



వేములవాడ అర్బన్: రుద్రవరం ప్రభుత్వ పాఠశాలలో..



తంగళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయంలో కాళోజీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న అధికారులు



ఎల్లారెడ్డిపేటలో నివాళి అర్పిస్తున్న నాయకులు



చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ..

భూమి పూజ

వీర్నపల్లి: మండలకేంద్రంలోని సుభాష్‌నగర్‌లో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి గ్రామస్తులు సోమవారం భూమిపూజ చేశారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, త దితరులు పాల్గొన్నారు.